కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

• **మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**

బాధిత కుటుంబానికి బీమా చెక్కును అందజేస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

గోపాల్‌పేట, జూన్ 21 : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. రేవల్లి మండలంలోని గౌరిదేవిపల్లి చెందిన కురపాల మల్లయ్య(45) బీఆర్ఎస్ కార్యకర్త ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పార్టీ సభ్యత్వం ఉండడంతో రూ. 2లక్షలఇన్సూరెన్స్ చెక్కు మంజూరైంది. శుక్రవారం మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి చెక్కును మృతుడి భార్య సైదమ్మకు అందజేసి, కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బోర్ల భీమయ్య, ఎంపీపీ బంకల సేనాపతి, నాయకులు శివారాంరెడ్డి, తిరుపతయ్య, శశిధర్‌రెడ్డి, రామకృష్ణ, సురేందర్‌రెడ్డి, మాసయ్య, రాజు, వెంకటయ్య ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్, జూన్ 21 : మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని శుక్రవారం ఎమ్మెల్యే విజయుడు పరామర్శించారు. కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందు తూ గురువారం రాత్రి మృతి చెందారు. కుటుంబాన్ని ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు.

వసతిగృహాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

విద్యార్థినులతో కలిసి అల్పాహారం తీసుకుంటున్న ఎంపీ

• **ఎంపీ మల్లు రవి**

గద్వాల, జూన్ 21 : వసతిగృహాల్లో సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎంపీ మల్లురవి అన్నారు. శుక్రవారం జెడ్పీచైర్‌పర్సన్ సరితతో కలిసి జిల్లా కేంద్రంలోని బీసీ బాలికల వసతిగృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి అల్పాహారం తీసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. బీసీసంక్షేమశాఖ అధికారులతో కలిసి వసతి గృహంలోని గదులు, మరు గుదొడ్లు, భోజనశాలను పరిశీలించారు. వీరివెంట జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ శంకర్ తదితరులు ఉన్నారు.

అక్రమ డిప్యూటేషన్ ఉంటే చర్యలు

వనపర్తి టౌన్, జూన్ 21 : జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చదివిన ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఎంపీ మల్లు రవి సందర్శించారు. పాఠశాల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపితే వెంటనే నిధులు మంజురు చేస్తామని వారన్నారు. అనంతరం ఎంపీ మల్లురవి జిల్లా కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ , సభను నిర్వహించారు. మర్రికుంట నుంచి పలు వీధులగుండా ర్యాలీలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో ఎంపీ మాట్లాడారు.

ఎంఈవోపై ఎమ్మెల్యే ఆగ్రహం

జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను శుక్రవారం ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే సందర్శించారు. జిల్లాలో అక్రమ డిప్యూటేషన్లు ఉన్నాయని ఎంఈవోను అడిగారు. దీనికి ఎంఈవో మాట్లాడుతూ గతంలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా చేశామని తెలిపారు. సెమీ రెసిడెన్షియల్, అమ్మఆదర్శ పాఠశాలల కమిటీల వివరాలు ఎంపీ అడుగుతుంటే ఎంఈవో శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన సమాధానాలపై ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలోనూ మీ వైఖరి ఇలాగే ఉంటే అప్పుడే హెచ్చరించినా ఇంకా తీరు మార్చుకోకపోతే ఎలా అని నిలదీశారు. విధానం మార్చుకోవాలని అక్కడున్న ఉపాధ్యాయుల ఎదుటే ఎంఈవోను మందలించారు. ఆయా కార్యక్రమాల్లో డీఈవో గోవిందరాజులు, సెక్టోరియల్ అధికారి, ఎంఈవో శ్రీనివాస్‌గౌడ్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, మున్సిపల్ చైర్మన్ మహేశ్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, ఎంపీపీ కిచ్చారెడ్డి ఉన్నారు.

ఉద్యాన డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దమందడి, జూన్ 21 : కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో రెండేండ్ల డిప్లొమా కోర్సులకు నోటిఫికేషన్ వెలువడిందని విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మోజర్ల ఉద్యాన కళాశాల డీన్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మొత్తం 200 సీట్లు ఉన్నాయని, ఆదిలాబాద్ ఉద్యాన విశ్వ విద్యాలయం, కొల్లాపూర్ పాలిటెక్నిక్‌లో 40సీట్ల చొప్పున ఉన్నాయని, సూర్యపేటలోని గడ్డపల్లిలో గంటా గోపాలరెడ్డి ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల, మహబూబాబాద్‌లోని తొర్రూర్‌లో విశ్వదార హర్టికల్చర్ పాలిటెక్నిక్‌లో కూడా 40 సీట్ల చొప్పున దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు. ఈ నెల 15 నుంచి అప్లికేషన్లు ప్రారంభం కాగా జూలై 15వ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పాలిసెట్ 2024 లేదా పదో తరగతి పాసైన వారు , ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు డిప్లొమాకు దరఖాస్తు చేసుకోవాలని , పాలిసెట్ 2024 ర్యాంకు లేదా సమానమైన పరీక్ష ద్వారా ప్రతిభ ఆధారంగా విద్యార్థుల అడ్మిషన్లు ఉంటాయని తెలిపారు. డిసెంబర్ 31, 2024 నాటికి 15 నుంచి 22 ఏండ్ల వయసు కలిగి ఉండాలని, 60 శాతం సీట్లు గ్రామీణ ప్రాంతాల్లో కనీసం నాలుగేండ్లు చదివిన విద్యార్థులకు కేటాయిస్తారని చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఉద్యోగ అవకాశం

★NBFC కంపెని నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం 15K నుండి 20K వరకు ఇవ్వబడును. సం.ప్ర. 8660148086, 9590125555. NT-MBNR

CHANGE OF NAME

★I, CHANDRAKALA, R/o. H.No. 5-78, Maruthi Nagar, Dhanwada, Mahabubnagar, TS-509 205. Changed My Name as NARSINGAMMA, W/o. Sathyanarayana. NT-325913

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W) Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794

తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్

వనపర్తిలో ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న ఉద్యోగ, ప్రజా సంఘాల నేతలు

అయిజలో జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

వనపర్తి టౌన్, జూన్ 21 : తెలంగాణ వైతాళికుడు, జాతి పిత, ఆత్మ, మూడు తరాల వారధి ప్రొఫెసర్ జయశంకర్ అని ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాశ్ అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఉద్యోగ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు దశాబ్దాల తెలంగాణ పోరాట యోధుడు కొత్తపల్లి జయశంకర్ సార్ అని, ఆయన ఉపాధ్యాయుడిగా, అధ్యాపకుడిగా, ప్రిన్సిపాల్‌గా , కాకతీయ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్‌గా, వైస్ చాన్సలర్‌గా పనిచేశారని గుర్తుచేశారు. మూ డు తరాలకు వారధిగా ఊపిరిగా సారథిగా శ్వాసగా ధ్యాసగా దీప్తిగా ఉంటూ మనసులో మాటలు నడకలో నడతలో తెలంగాణ తప్ప మరేది ఆశించని మహానుభావుడు, శాంతికుముకుడు ఆజన్మ బ్రహ్మచారి కొత్తపల్లి జయశంకర్ అని అన్నారు. భాష, ధ్యాస, ఆశ, శ్వాస అన్నీ తెలంగాణ గానే బతికిన నికార్సైన శాంతి యోధుడు అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కవి పండితుడు గిరిరాజాచారి, ఉద్యోగ, ప్రజా సంఘాల నేతలు మండ్ల దేవన్ననాయుడు, బాలస్వామి నా యుడు, పరమేశ్వరాచారి, సత్యంచారి, మాధవాచారి, రాజనగరం రాజేశ్, సత్యం పాల్గొన్నారు.

జయశంకర్‌సార్ స్ఫూర్తితో ముందుకుసాగుదాం

అయిజ. జూన్ 21 : తెలంగాణ జాతిపిత, సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్‌సార్ స్ఫూర్తితో ముందుకు సాగుదామని బీఆర్ఎస్వీ నాయకుడు మల్లిఖార్జున్ పేర్కొన్నారు. శుక్రవారం జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఎమ్మార్సీ భవన సముదాయంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుదిశ్వాస విడిచే వరకు తెలంగాణ రాష్ట్రం కోసం పాటుపడ్డారని కొనియాడారు. తెలంగాణ సిద్ధాంత కర్తను అడుగడుగునా స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన మన నుంచి భౌతికంగా దూరమైనప్పటికీ ఆయన కలలు కన్న స్వరాష్ట్రం మన ముందు నిలిచిందన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో మహేంద్ర, అనిల్, అంజి, రమేశ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యజీవితంలో యోగా భాగం కావాలి

• **వనపర్తి ఎమ్మెల్యే జెడ్పీ చైర్మన్, కలెక్టర్**

యోగాసనాలు వేస్తున్న జెడ్పీ చైర్మన్, కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు

వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయ మైదానంలో యోగాసనాలు వేస్తున్న అదనపు ఎస్పీ, పోలీస్ సిబ్బంది

వనపర్తి టౌన్, జూన్ 21: ప్రతి మనిషికి నిత్య జీవితంలో యోగా ఒక భాగం కావాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాల ఆవరణలో అయూష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో యో గా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై అధికారులు, విద్యార్థులతో కలిసి యోగా వేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్, కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం యోగా చేయడ వల్ల ఆరోగ్యంతోపాటు మన శ్యాంతి , చురుకుదనం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేశ్, యూత్ అండ్ స్పోర్ట్స్ జిల్లా అధికారి సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నందిహిల్స్‌లో ఉన్న మహిళా నిత్యయోగా సాధన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. యోగా వల్ల ఆరోగ్యాన్ని కాపాడడానికి యోగా తోడ్పాటునందిస్తుందరి అదనపు ఎస్పీ రామదాసు తేజావత్ అన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్ ముని, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాసులు ఉన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

అయిజ, జూన్ 21 : యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం ఉంటారని మాజీ ఎంపీపీ నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలో వివిధపార్టీల నేతలు, ఉపాధ్యాయులు యోగా చేశారు. వీఆర్ ఉన్నత పాఠశాలలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడి జయించొచ్చు..

అలంపూర్, జూన్ 21 : యోగాతోనే ఒత్తిడిని జయించొచ్చని హెచ్ఎం నాగలక్ష్మి అన్నారు. శుక్రవారం మాంటిస్సోరిలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్ రవిప్రకాశ్, ఉపాధ్యాయుడు, శివనాయుడు పాల్గొన్నారు. కాగా కస్తూర్బా పాఠశాలలో వీఎస్టీ సంజీవని, భవిశ్య భారత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, జూన్ 21 : ప్రభుత్వ జూనియర్ కళాశాల, జెడ్పీ పాఠశాల, బిజ్వారం పాఠశాల యో గా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రంగస్వామి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ మండలంలో..

ధరూరు, జూన్ 21: మండలంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీఏవీ పాఠశాల ప్రిన్సిపాల్ యాదవరెడ్డి, రవి ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు.

గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, జూన్ 21 : మండలంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడు ధర్మరాజు విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో డాక్టర్ క్లైవిన్‌మార్క్, హెచ్ఎం రమాకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, జూన్ 21 : మండలంలోని యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో..

అమరచింత, జూన్ 21: మండలంలో యోగా దినోత్సవం సందర్భంగా దశమికట్టవద్ద, గురువులు యోగాసనాలను వేయించారు. కార్యక్రమంలో రాజు, భాస్కర్, శ్రీనివాసులు, కార్యదర్శి రజాక్ ఉన్నారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, జూన్ 21 : పట్టణంలోని శివగార్డెన్‌లో 9 సమూహాలతో వాకింగ్‌క్లబ్ అసిసోయేషన్ 300 మంది కలిసి యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక, కౌన్సిలర్ సంధ్యారవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉండవెల్లి మండలంలో..

ఉండవెల్లి, జూన్ 21 : మండలంలోని కలుగొట్ల, పుల్లూరు, ఉండవెల్లి, తక్కశిలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఉపాధ్యాయులు యోగాసనాలు వేయించారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

గద్వాలటౌన్, జూన్ 21 : యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని డీఎంహెచ్‌వో, ప్రభుత్వ డిగ్రీ , జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, పీఈటీలు స్రవంతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో

పాన్‌గల్, జూన్ 21: మండలంలో యోగాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో హెచ్ఎంలు శ్రీనివాసులు, నరేందర్ ఉపాధ్యాయులు, ఉపాధి కూలీలు, విద్యార్థులు యోగాసానాలు వేశారు.

యోగాను అలవాటు చేసుకోవాలి

గద్వాల రూరల్, జూన్ 21 : మానసిక ప్రశాంతత కోసం ప్రతిఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలని డీఆర్‌డీవో నర్సింగరావు అన్నారు.యోగా దినోత్సం సందర్భంగా కొండపల్లి గ్రామ చెరువు వద్ద అధికారులు,గ్రామస్తులతో కలిసి యోగా చేశారు.

గద్వాల మండలంలో..

గద్వాల రూరల్, జూన్21 : జిల్లా కేంద్రంలోని సత్య సాయి డిగ్రీ కళాశాల లో శుక్రవారం ప్రిన్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహినట్లు ప్రిన్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గిరిబాబు తెలిపారు.

ఎర్రవల్లి మండలంలో..

ఎర్రవల్లి చౌరస్తా, జూన్ 21 : మండలంలోని పదోపటాలంలో యోగాదినోత్సవాన్ని కమాండెంట్ సాంబయ్య ఆధ్వర్యంలో యోగా ఆసనాలు వేశారు. కార్యక్రమంలోఅసిస్టెంట్ కమాండెంట్ చౌహన్, ఆర్ఐలు రాజరావు, రాజు, వెంకటేశ్వర్లు, ఆర్‌పీ సింగ్, గోపాల్, పాల్గొన్నారు.

వనపర్తి మహిళా నిత్య యోగా సాధన కేంద్రంలో

వనపర్తి కోర్టు ప్రాంగణంలో ఆసనాలు వేస్తున్న న్యాయమూర్తి, బార్ అసోసియేషన్ సభ్యులు

ఉండవెల్లి : కలుగొట్లలో యోగా వేస్తున్న విద్యార్థులు

గద్వాల డీఎంహెచ్‌వో కార్యాలయంలో..

గద్వాల డీఏవీ పాఠశాలలో ఆసనాలు వేస్తున్న విద్యార్థులు

ఎర్రవల్లి : పదోపటాలంలో యోగసానాలు..

జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎస్పీ

అలంపూర్, జూన్ 21 : జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను శుక్రవారం ఎస్పీ శ్రీనివాసరావు దర్శించుకున్నారు. వారికి ఆలయ ఈవో పురెందర్‌కుమార్ అర్చకులతో కలిసి పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారివెంట సీఐరవి బాబు, ఎస్సైలు నాగరాజు, శ్రీనివాస్‌నాయక్ ఉన్నారు.

సుంకేసుల డ్యాంలో మృతదేహం లభ్యం

రాజోళి, జూన్ 21 : మండలంలోని సుంకేసుల డ్యాం 31వగేట్ వద్ద గుర్తు తెలియని మృతదేహం బయటపడిన ఘటన చోటుచేసుకున్నది. స్థానిక ఎస్సై జగదీశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి సుంకేసుల డ్యాం 31వ గేట్ వద్ద శవమై తేలుతూ కనపడగా అటుగా వెళ్తున్న వ్యక్తులు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. మృతుడి వయస్సు 25నుంచి 30 ఏండ్లు ఉండొచ్చని, కుడిచెయ్యిపై అమ్మ, త్రిశూలం, పచ్చబొట్టు ఉన్నట్లు గుర్తించారు. నీటి ప్రవహంలో కొట్టుకొచ్చినట్లు అంచనా వేస్తున్నారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

అమరచింత, జూన్ 21: ఉరేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అమరచింతలో శుక్రవారం చోటు చేసుకున్నది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం పట్టణంలో శ్రీకృష్ణనగర్‌లో నివాసముంటున్న బొగ్గుసూరి (25) పట్టణంలో ప్రైవేట్ పాఠశాల బస్సుడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సూరికి రెండునెలల కిందట సింగంపేటకు చెందిన సొంత అక్క కూతురితో వివాహమైంది. ఏరువాక పౌర్ణమి ఉండడంతో గురువారం సాయంత్రం భార్యను తల్లిగారి ఇంట్లో వదిలి వచ్చాడు. శుక్రవారం కుటుంబ సభ్యులంతా వ్యవసాయ పనులకు వెళ్లడంతో మధ్యాహ్నం ఇంట్లో ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ఎర్రవల్లి చౌరస్తా, జూన్ 21 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన శుక్రవారం ఇటిక్యాల మండలంలో చోటు చేసుకున్నది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు కొండేరుకు చెందిన కటికెబాషా(55) ద్విచక్రవాహనంపై సొంతపని నిమిత్తం ఎర్రవల్లి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో కొండేరు స్టేజీ వద్ద రోడ్డుదాటుతుండగా హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న కారు ప్రమాదవశాత్తు డీ కొట్టడంతో బాషాకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే అంబులెన్స్‌లో మెరుగైన చికిత్స కోసం కర్నూల్ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం కటికబాషా పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు.

మహిళ వద్ద ఉన్న బంగారం చోరీ

కొత్తకోట, జూన్ 21: మహిళ వద్ద ఉన్న బంగారం చోరీ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఏఎస్సై సాగర్ కథనం ప్రకారం వనప ర్తి పట్టణానికి చెందిన సునీత హైదరాబాద్ వెళ్లేందుకు గురువారం కొత్తకోటలో బస్సులో ఎక్కింది. ప్రయాణికులు విపరీతంగా ఉండటంతో ఒత్తిడికి గురైంది. బస్సు జడ్చర్లకు చేరుకున్న తర్వాత తన వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగ్‌ను పరిశీలించగా 32గ్రాముల బిస్కెట్ బంగారం గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు గుర్తించింది. వెంటనే జడ్చర్ల బస్టాండ్‌లో ఆర్టీసీ అధికారులకు తెలుపగా విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. వెంటనే ఆమె భర్త విద్యాసాగర్ సాయంతో కొత్తకోట పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని విషయాన్ని పోలీసులకు వివరించింది. అయితే పోలీసులు ఎక్కడైతే పోగొట్టు కు న్నావో అక్కడే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆ మ హిళా తన భర్తతో కలిసి గురువారం రాత్రి జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. అక్కడ సీఐ బస్సు ఎక్కేటప్పుడే నీ బంగారం చోరై ఉండొచ్చని కొత్తకోటలోనే ఫిర్యాదు చేయాలని సూచించారు. వారు వెనుతిరిగి శుక్రవారం ఉదయం కొత్తకోట పోలీసులకు మరోసారి విన్నవించగా ఫిర్యాదును స్వీకరించినట్లు బాధితురాలు తెలిపా రు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైతెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

కొత్తకోట, జూన్ 21 : గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన కొత్తకోట పట్టణ సమీపంలోని పాలెం బ్రిడ్జి వద్ద 44వ జాతీయ రహదారిపై గురువారం రాత్రి చోటు చేసుకున్నది. ఏఎస్సై సాగర్ కథనం ప్రకారం నేడికొండ శివ(24) కొంతకాలంగా హైదరాబాద్‌లోని సైదాబాద్ సింగరేణి కాలనీలో డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవలే కొత్తకోటకు వచ్చి పెద్దమందడి వెల్టూరులో ఉండగా ఈ భూమిని అమ్మేందుకు కొన్ని రోజులుగా తన బంధువుల ఇంట్లో ఉంటున్నాడు. గురువారం రాత్రి పాలెం వెళ్లేందుకు బైక్‌పై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి మృతి చెందాడు. శివ రాత్రికి ఇంటికి రాకపోవడంతో అతడి భార్య లావణ్య అతడికి ఫోన్ చేస్తే స్విచ్‌ఆఫ్ అని వచ్చింది. అయితే పోలీసులు మృతదేహం ఫొటోలు గుర్తించి వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేయడంతో గుర్తించిన స్థానికులు భార్యకు సమాచారం ఇచ్చారు. మృతుడికి భార్యా, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

నిందితులను శిక్షించాలి

పాన్‌గల్, జూన్ 21: మొలచింతలపల్లిలో చెంచు మహిళను వివస్త్రను చేసి హింసించిన కౌలు రైతులను శిక్షించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య వనపర్తి జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

నిబంధనలను అతిక్రమించరాదు

వనపర్తి టౌన్, జూన్ 21 : ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని డీఈవో గోవిందరాజులు హెచ్చరించారు. శుక్రవారం ఆయన బదిలీలపై పలు అంశాలను వెల్లడించారు. ఉపాధ్యాయులు ప్రస్తుతం పనిచేస్తున్న ప్రదేశం దగ్గరలోనే ఆప్షన్ ఇచ్చుకోవచ్చని, దూరప్రాంతానికి ఆప్షన్ ఇచ్చుకుంటే పాజ్ పాయింట్‌ను రద్దుచేసి చర్యలు ఉంటాయన్నారు.

ఇసుక డంపుల పరిశీలన

గోపాల్‌పేట, జూన్ 21 : రేవల్లి మండలంలోని కేశంపేట చెరువు వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక కుప్పలను శుక్రవారం రెవెన్యూ, పోలీసు అధికారులు గుర్తించారు. శుక్రవారం తాసీల్దార్ లక్ష్మీదేవి, ఎస్సై తిరుపతిరెడ్డి ఇసుక డంప్‌ల వద్దకు వెళ్లి పంచనామా నిర్వహించారు. 270 ఇసుక కుప్పలు గుర్తించి సీజ్ చేసినట్లు వారు తెలిపారు.

మహిళా అదృశ్యం.. కేసు నమోదు

ఉండవెల్లి జూన్ 21 : మండలంలోని ప్రాగటూర్ చెందిన శంకరమ్మ (60)ఈ నెల2న ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకి తెలియకపోవడంతో కొడుకు ఖాసీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

నిబంధనల మేరకు విత్తనాలు విక్రయించాలి

• **కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఖిల్లాఘనపురంలో దుకాణం వద్ద అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఖిల్లాఘణపురం, జూన్ 21 : ప్ర భుత్వ నిబంధనల మేరకు రైతులకు విత్తనాలు, ఎరువులను విక్రయించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మండలకేంద్రంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ముందుగా రిజిస్టర్లను పరిశీలించి యజమానులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ సర్వేను గ్రామాల్లో త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను ఫర్టిలైజర్ దుకాణదారులు విక్రయించేలా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలన్నారు.

అమ్మఆదర్శ పాఠశాలల పనులను పూర్తిచేయాలి

పెద్దమందడి, జూన్ 21 : మిషన్ భగీరథ సర్వే, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం మండలంలోని జంగమాయిపల్లి, పామిరెడ్డిపల్లి గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కొనసాగుతున్న మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి కనీస అవసరాలను వెంటనే సమకూర్చాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యనిర్వాహక ఇంజినీర్ మల్లయ్య, ఎంపీడీవో సద్గుణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.